# శ్రీశైలం.. భక్తజన సందోహం






శ్రీశైలంలోని పుష్కరిణి వద్ద లక్ష దీపార్చన కార్యక్రమానికి హాజరైన భక్తజనం



శివయ్య దర్శనానికి క్యూలైన్లలో భక్తులు, యాత్రికులు

- శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రం

శ్రీశైలం, నవంబర్ 27 : శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వరుసగా వారాంతపు సెలవులు, పౌర్ణమి, సోమవారం కలిసి రావడంతో భక్తులు కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం భక్తులు స్వామిఅమ్మవార్ల దర్శనాలు ఉచిత దర్శనానికి 3గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట నుంచి రెండు గంటల సమయం పడుతుండగా సుమారు 60వేల మందికి పైగా ఉభయ దేవాలయాల్లో దర్శనాలు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**కార్తీక ఆకాశ దీపం..**

శ్రీశైల క్షేత్రంలో కార్తీక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం ఆలయ ప్రధా న ధ్వజ స్తంభం వద్ద ఈవో పెద్దిరాజు దంపతుల ఆధ్వర్యంలో ఆకాశ దీప పూజలు నిర్వహించి ధ్వజస్తంభపై ఆవిష్కరించారు.

**కార్తీక సోమవార పూజలు**

పరమశివుడికి ప్రీతికరమైన కార్తీక మాసంలో శాస్త్రోక్త పూజలు ఘనంగా జరిపిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు చెప్పారు. కార్తీకమాసం రెండో సోమవారం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం పుష్కరిణి వద్ద లక్షదీపార్చన, పుష్కరిణికి దశవిధ హారతులను జరిపించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరన్న, మార్కండేయశర్మ అధికారులు సిబ్బందితోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు, ఈఈ రామకృష్ణ, పీఆర్‌వో శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ సంపాదకుడు అనిల్‌కుమార్, ఏఈవోలు మోహన్, హరిదాస్, ఆలయ భద్రతాధికారి అయ్యన్న పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం



ముస్లిం, మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- గువ్వలకు మద్దతుగా ముస్లిం నాయకుల సమావేశం
- పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్, నవంబర్ 27: మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వామే పాటు పడిందని ముస్లిం మత పెద్దలు హజ్రాత సయ్యద్ ఆలే ముస్తాఫా ఖాద్రీ, ఉర్ఫ్ అలీ పాషా సాహేబ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, గువ్వల బాలరాజుకు మద్దతుగా ముస్లిం నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు భరోసా కల్పించిందని అన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ మాత్రమే ముస్లిం ఆర్థికాభివృద్ధికి చేయూతనందించిందని వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా చైర్మన్ పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్, ముస్లిం నాయకులు అమీనోద్దీన్, రహమత్, ఖాజా, బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జెట్ స్పీడ్‌తో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



అమ్రాబాద్ దోమలపెంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అమ్రాబాద్, నవంబర్ 27: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, యువకుల ఇంటింటి ప్రచారాన్ని జెట్ స్పీడ్‌తో నిర్వహించారు. సోమవారం పదర, అమ్రాబాద్ మండల కేంద్రాల్లో దోమలపెంట, మారడుగు, మాచారం తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించిందని, తిరిగి మనం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు నడిచేందుకు కారు గుర్తుకు ఓటువేసి గువ్వలను గెలుపించుకుందామన్నారు.

## బీఆర్‌ఎస్ లో చేరిన యువకులు

అచ్చంపేటరూరల్, నవంబర్ 27: మండలంలోని చందాపూర్, సింగారం గ్రామానికి చెందిన ఆవంచ మహేశ్, సురేశ్, శివ, సైదులుతోపాటు వివిధ పార్టీలకు చెందిన యువకులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ భీమా ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపల్లిలో..**

వంగూరు, నవంబర్ 27 : మండలంలోని నర్సంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్యామలయ్య, ఆంజనేయులు, నర్సింహ, పుల్లయ్య, బాలయ్యతో పాటు 20మంది కార్యకర్తలు సోమవారం యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పా ప్రయోజనం లేదని గ్రహించి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గాజర గ్రామంలో కొంత మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలైన కోట్ల శివ, ఆంజనేయులు, దశరథంను కాంగ్రెస్ బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారు. దీంతో వారు వాస్తవాన్ని గ్రహించి తిరిగి సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నేత శ్రీపతిరావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు . కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిలు, నాయకులు నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను ఓడించండి

వంగూరు, నవంబర్ 27 : కష్టకాలంలో ఉన్న రైతాంగానికి ఆదుకునే విధంగా ప్రభుత్వం ఖాతాలో వేస్తున్న రైతుబంధును ఆపిన కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగయ్య ఓటర్లను కోరారు. అచ్చంపేటలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విప్ గువ్వల బాలరాజుకు మద్దతుగా సోమవారం వంగూరులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోకుండా కారు గర్తుకు ఓటేసి విప్ గువ్వల ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నేత కృష్ణతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గువ్వలకు మద్దతుగా ప్రచారం

లింగాల, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ముస్లింలు, మహిళలు గులాబీ పార్టీకి మద్దతుగా సోమవారం మండల కేంద్రంలో పటాకులు పేలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ముస్లిం మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి, అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటామని అన్నారు.

## సొంత గూటికి బీఆర్‌ఎస్ నేతలు



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్

అచ్చంపేట టౌన్, నవంబర్ 27: అచ్చంపేట పట్టణం 3వ వార్డులోని రాజీవ్‌నగర్‌కు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇమడలేక తిరిగి సొంతగూటికి చేరారు. అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో కడారి రామకృష్ణ, శేఖర్, శ్రీశైలం, సాయికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాం నాయక్, కౌన్సిలర్‌లు మన్నుపటేల్, సుంకరి బాలరాజు, రాజు, నర్సింహ, రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.